జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, ఏప్రిల్ 7, 2026 పేజీలు:8

## మొక్కల మహోత్సవానికి ముందస్తు
# మాస్టర్ ప్లాన్

- కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు
- వెట్‌ల్యాండ్స్ గుర్తింపు, జనగణన-2027 సన్నాహాలు, ఎన్ఆర్ఈజీఏ లక్ష్యాలపై సమీక్ష




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాబోయే వర్షాకాలంలో నిర్వహించనున్న వనమహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, అటవీ శాఖలతో పాటు సంబంధిత విభాగాలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ ఏడాది జిల్లాలో 58 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని 100 శాతం సాధించేందుకు ముందస్తు ఏర్పాట్లు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నర్సరీల్లో సరిపడా మొక్కల పెంపకం, మొక్కలు నాటేందుకు స్థలాల గుర్తింపు, గుంతలు తవ్వడం, నీటి సౌకర్యం కల్పించడం, మొక్కల సంరక్షణ వంటి అంశాలను ముందుగానే ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలపై సర్వే నిర్వహించి, జీవించి ఉన్నవి--ఎండిపోయినవి అనే వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే 2027--28 సంవత్సరానికి కూడా ప్రణాళికలు సిద్ధం

# కార్పొరేటర్ల వేట ఆపండి

- అభివృద్ధిపై దృష్టి పెట్టండి : కాంగ్రెస్‌పై శ్రీనివాస్ గౌడ్ ఘాటు విమర్శలు
- మేయర్ ఎన్నికలు, పోలీసుల పాత్రపై తీవ్ర ఆక్షేపణలు



## ఇసుక అక్రమ రవాణాపై
# ఉక్కుపాదం మోపాలి

మొరం మట్టి రవాణా కు సైతం ఆన్‌లైన్ అనుమతి
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**
జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మన ఇసుక మన వాహనం ఆన్ లైన్ పద్ధతిలోనే జిల్లాలో ఇసుక రవాణా జరగాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మన ఇసుక మన వాహనం పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.

## పోలీస్ వాహనాల మరమ్మత్తులకు
# ఆధునిక సదుపాయం

- టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్ ప్రారంభం
- వాహనాల మెయింటెనెన్స్ వేగవంతం
- సేవల్లో సమర్థత పెరుగుతుంది : డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్



# పోలీస్ వాహనాల మరమ్మత్తులకు ఆధునిక సదుపాయం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ఎంఎటి పూల్‌లో ఆధునిక వాహన మరమ్మత్తుల కోసం ఉపయోగించే “టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్”ను జోన్--ఎ×× జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్. చౌహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, పోలీస్ విభాగంలో వాహనాల నిర్వహణ అత్యంత కీలకమని, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు సిద్ధంగా ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాలను సులభంగా పైకి ఎత్తి, తక్కువ సమయంలో మరమ్మత్తులు చేయగలగడం వల్ల సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ యంత్రంతో వాహనాల దిగువ భాగాన్ని సులభంగా పరిశీలించి చిన్నపాటి సమస్యల నుంచి పెద్దపాటి మరమ్మత్తుల వరకు వేగంగా గుర్తించి పరిష్కరించవచ్చని చెప్పారు. దీని వల్ల పోలీస్ వాహనాల పనితీరు మెరుగుపడి, ఫీల్డ్ డ్యూటీల్లో మరింత సమర్థవంతంగా సేవలు అందించగలమని తెలిపారు.

జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, ఈ ఆధునిక సదుపాయం ద్వారా ఎంఎటి విభాగం పనితీరు మెరుగుపడి, వాహనాల మెయింటెనెన్స్ మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఎంఎటీఓ నగేశ్, ఆర్ఐ (అడ్మిన్) కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి

జిల్లాలోని మూడు సర్కిళ్ల సీ ఐ లు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్. ఐ లు, మైనింగ్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఇంతవరకు ఏం జరిగిందో వదిలేయాలని, ఇకపై జిల్లాలో గుర్తించిన ఐదు ఇసుక రీచ్ ల నుంచి మన ఇసుక - మన వాహనం ఆన్ లైన్ అనుమతి ద్వారానే ఇసుక రవాణా జరగాలని, అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే.. వాహనాలను సీజ్ చేసి తన అనుమతి లేనిదే వదిలి పెట్టవద్దని ఆయన తేల్చి చెప్పారు. కోస్గి, మాగనూరు మండలాల్లో అనుమతి లేకుండా ఇసుక రవాణా జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇక పై అనుమతి లేనిదే జిల్లాలో ఎక్కడా కూడా ఇసుక రవాణా జరగడానికి వీలు లేదని కలెక్టర్ ఖరాఖండిగా చెప్పారు. తహసీల్దారులు, ఎస్.ఐ. ఎంపీడీవోలు సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా కు చెక్ పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక కు అనుమతి ఇవ్వాలన్నారు. ఇకపై జిల్లాలో మొరం మట్టి రవాణా కు మ్యాన్ వల్ పద్ధతిలో అనుమతి ఇవ్వకుండా మన ఇసుక మన వాహనం పద్ధతిలాగే ఆన్ లైన్ ద్వారానే అనుమతులు ఇచ్చే విషయమై త్వరలో నిర్ణయం తీసుకుందామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి నష్టం కలిగకుండా ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకొని వాహనాలను సీజ్ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, అనుమతి ఉన్న వాహనాలను వదిలి పెట్టాలని, ఎక్కడైనా ఇసుక అనుమతి లేకుండా తరలిస్తున్నారని సమాచారం అందితే రెవెన్యూ అధికారుల సహకారంతో ఆ వాహనాలను సీజ్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించాలన్నారు. సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మన ఇసుక మన వాహనం పద్ధతిలో ఇసుక కోసం దరఖాస్తు చేసే ప్రక్రియ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీ ఐ లు శివ శంకర్, సైదులు, మైనింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మొత్తం 50 దరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూలు ఏప్రిల్ 06

ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 50 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని, దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జీవి శ్యాంప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ దేవ సహాయం, ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మొక్కల మహోత్సవానికి ముందస్తు

# మాస్టర్ ప్లాన్

చేయాలని తెలిపారు.

వెట్‌ల్యాండ్స్ గుర్తింపు వేగవంతం

జిల్లాలో తడిభూముల (వెట్‌ల్యాండ్స్) గుర్తింపును వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు, సాగునీటి, అటవీ శాఖలతో సమన్వయం చేసి ఎఫ్‌టీఎల్ లెవెల్ ఏరియా, ప్రభావ ప్రాంతాల వివరాలను సిద్ధం చేసి పంపించాలని సూచించారు. 2.5 హెక్టార్లకు పైగా విస్తీర్ణం ఉన్న చెరువులను గుర్తించి పరిరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పెద్ద చెరువు, మహమ్మదాబాద్ చెరువు ఇప్పటికే గుర్తించబడినట్లు అటవీ అధికారులు తెలిపారు.

జనగణన 2027 సన్నాహాలు ప్రారంభం

జనగణన 2027లో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు సంబంధిత లాగిన్‌లు వెంటనే రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో అధికారులు సమావేశాలు నిర్వహించి, ప్రతి 700--800 జనాభాకు ఒక యూనిట్‌గా విభజించి ఎన్యూమరేషన్ బ్లాక్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 18న శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో జరిగే తొలి దశ హౌస్ లిస్టింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎన్ఆర్ఈజీఏలో మాన్‌డేస్ లక్ష్యం

ఎన్ఆర్ఈజీఏ పనుల్లో ఏప్రిల్ నెలలో 5--6 లక్షల మాన్‌డేస్ లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా 100 శాతం హాజరు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డీఆర్‌డీఓ నర్సింహులు, సీపీఓ రవీందర్, డీఎఫ్ఓ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ల వేట ఆపండి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. కార్పొరేటర్లను తమ పార్టీలోకి లాగేందుకు ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని ఆరోపిస్తూ, అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు.

కార్పొరేషన్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేసిందని, ముడా ఏర్పాటు ద్వారా స్థానిక నిధులు స్థానికంగానే వినియోగించుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే జీవో తీసుకువచ్చారని పేర్కొన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల సమయంలో తాము హుందాగా వ్యవహరించామని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ వైఖరి సరైనది కాదని విమర్శించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు అభివృద్ధి పనుల కోసం వెళ్తే కాంగ్రెస్‌లో చేరితేనే నిధులు ఇస్తామని చెప్పడం దారుణమని ఆరోపించారు. ఒక మహిళా కార్పొరేటర్ కుటుంబ సభ్యుడికి ఫోన్ చేసి పార్టీలో చేరితే పదవి ఇస్తామని ప్రలోభపెట్టినట్లు పేర్కొన్నారు.

పోలీసు అధికారులపై కూడా విమర్శలు చేస్తూ, కొందరు ఎమ్మెల్యే మెప్పు కోసం అధికార దుర్వినియోగం చేస్తూ శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇది మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెడ్డపేరు తెస్తుందని హెచ్చరించారు.

తమ హయాంలో ప్రారంభించిన మన్యంకొండ రోప్‌వే, మార్కెట్లు, మినీ ట్యాంక్‌బండ్, గురుకుల పాఠశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, పాలమూరు ప్రాజెక్ట్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పాలనలో చట్టబద్ధత పాటించాలని, అన్ని కార్పొరేటర్లకు సమానంగా నిధులు కేటాయించాలని తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర ఖర్చులపై దృష్టి పెట్టడం సరికాదని విమర్శించారు. కార్పొరేటర్లను ఇబ్బంది పెట్టే చర్యలు కొనసాగితే కార్పొరేషన్‌లో సహకారం నిలిపివేస్తామని హెచ్చరించారు. అభివృద్ధి కోసం సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని, కానీ రాజకీయ ఒత్తిళ్లు అంగీకరించబోమని స్పష్టం చేశారు.

ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కార్పొరేటర్లు నవకాంత్, శరత్ రెడ్డి, రమేష్ నాయక్, కిషోర్ కుమార్, మధు మోహన్, సత్యం, సీనియర్ నాయకులు కుర్వ శ్రీశైలం, శ్రీను నాయక్, సిద్ధిక్, జహంగీర్, ఖలీం, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.
32

# ఘనంగా 47వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**
బీజేపీ నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు శ్రీ నాగురావు నామాజి గారు నారాయణపేట మున్సిపల్ చైర్మన్ శ్వేతా సత్య యాదవ్ గారు వైస్ చైర్మన్ మంజుల రాఘవేంద్ర రెడ్డి గారు పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామసుందర్ గారు, బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా, పట్టణ నాయకులు, పదాది కారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నాగురావు నామాజి గారు మాట్లాడుతూ "వ్యక్తి కంటే పార్టీ ముఖ్యం, పార్టీ కంటే దేశం ముఖ్యం" అంత్యోదయ బీజేపీ సిద్ధాంతాన్ని స్పష్టంగా ప్రతిపాదించారు. 1980 లోనే నారాయణపేట మున్సిపల్ లో బీజేపీ 8స్థానాలు గెలిచింది దురదృష్టవశాత్తు అప్పటి జనతాపార్టీ నలుగురు కాంగ్రేస్ కు సపోర్ట్ చేయడంతో చైర్మన్ సీటు చైజారిందని తెలిపారు, ఈమధ్య పశ్చిమదేశలో ఇరాన్ ,అమెరికా యుధాలు జరుగుతున్న మన దేశానికి ఎందులోను లోటు రాకుండా చూసింది కేంద్ర బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం అని తెలిపారు, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేవలం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన ఈ పార్టీ ప్రయాణం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన గొప్ప ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. జాతీయవాదం మరియు సాంస్కృతిక పునరుజ్జీవనం పునాదులపై నిలిచిన బీజేపీ, ఓటమిలో నిరుత్సాహపడకుండా, గెలుపులో



అహంకారం చూపకుండా సమతుల్య నాయకత్వంతో కోట్లాది భారతీయుల విశ్వాసాన్ని సంపాదించింది సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్" అనే నినాదంతో, మన గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో పార్టీ దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తూ, అనేక అసాధారణ విజయాలను నమోదు చేసింది. ఓటమిని స్ఫూర్తిగా, గెలుపును బాధ్యతగా భావిస్తూ, నవ భారత నిర్మాణం దిశగా బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని నాగురావు నామాజి గారు పేర్కొన్నారు.లిఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పాడైన రహదారి కొత్త రోడ్డు వెయ్యాలి






**-ఇటిక్యాల అంబేద్కర్ చౌరస్తా టు రైల్వే స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి**
**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గద్దెపాగ మణి కుమార్**

**అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 06:**
చాగాపురానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మణికుమార్ తెలిపారు.బహుజన సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం ఇటిక్యాల అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది ఆ రహదారిని పట్టించుకునే నాయకుడే లేదు అడుగడుగునా గుంతలు వాహనదారుల ప్రయాణాలకు ప్రమాదకరంగా మారిందన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి ఉంది అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు నాయకులు మారిన ఈ రోడ్డు పరిస్థితి నేటికి పట్టించుకునే నాథుడే లేడు అని విమర్శలు చేశారు.ప్రమాదకర స్థితిలో ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సోమవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీఎస్పీ కార్యకర్తలతో కలిసి తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. తెల్లవారుజామున కర్నూలు సిటీ నుండి హైదరాబాద్ కు వెళ్లే హంద్రీ ఎక్స్ప్రెస్ లో ఆశ్రయించడానికి చాగాపురం,షాబాద్, బుడ్డారెడ్డి పల్లి, రామాపురం,జిల్లెడు దిన్నె,వేముల,శనిగ పల్లి, బట్లదిన్నె తదితర గ్రామాల ప్రజలు వస్తుంటారని అన్నారు. రోడ్డు అద్వానంగా మారడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులకు విన్నవించారు.అదేవిధంగా 44వ జాతీయ రహదారి నుండి మండల కేంద్రానికి వెళ్లే రహదారి పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని అధికారులకు విన్నవించారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను అంబేద్కర్ చౌరస్తా నుంచి రైల్వే స్టేషన్ వరకు పూర్తి చేసే విధంగా రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలన్నారు.ప్రజా రవాణా కొరకు తక్షణమే పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, అలంపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శాంతి రాజు,శివశంకర్ యాదవ్, బోయ మధు,కురువ రామకృష్ణ,కోడెదూడల రాజు,ఆకేపోగు బాబు, ఆంజనేయులు,శివన్న తదితరులు పాల్గొన్నారు.

# సద్దలోనిపల్లిలో శ్రీకృష్ణ స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.7.10 లక్షలు

**మల్దకల్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం దేవదాయ శాఖ ఎండౌమెంట్ అధికారిణి వెంకటేశ్వరమ్మ,ఆలయ ఈవో పురేందర్ ఆధ్వర్యంలో జరిగింది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,01-05-2024 నుండి 06-04-2026 వరకు హుండీ లెక్కింపు నిర్వహించగా మొత్తం నాలుగు హుండీల ద్వారా రూ.7,10,978 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు,గ్రామస్థులు యు.గోపాల్,మాజీ సర్పంచ్ రామకృష్ణ,పి.రాజు,పోతుల రామన్న,నరసింహులు,కోతి కృష్ణయ్య,మహేష్,రామకృష్ణ,కృష్ణయ్య,లవన్న,భరత్ తదితరులు పాల్గొన్నారు.అలాగే దేవాలయ మాజీ చైర్మన్ లవన్న కూడా హాజరయ్యారు.



# ఉచిత వైద్య శిబిరం ఉపయోగించుకోవాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**
ప్రజా పాలన లో భాగంగా వార్డ్ నెంబర్ 7 కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన "ఉచిత వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సు లో పాల్గొన్న వార్డ్ కౌన్సిలర్ శ్రీ నాడేపల్లి భరత్ ఉచిత వైద్యం అనేది ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు, నేటి కార్పొరేట్ హాస్పిటల్లో బిల్లులు కట్టుకోలేని పరిస్థితుల్లో పేద ప్రజలు ఉన్నారని అలాంటి వారందరూ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు, కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు శ్రీ జాంరాజ్ గారు, ఆశ కార్యకర్తలు మరియు వార్డ్ మహిళలు.

# మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**మల్దకల్ ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న పంట వేసిన రైతులు.మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి సీసీ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి అన్నారు.అలాగే ప్రవేట్ వారికి కొనుగోలు చేస్తే రైతులు నష్టపోతాం అంటున్నారు.అలాగే వెంటనే ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి సీసీ ద్వారా కొనుగోలు చేస్తే బాగుంటుంది అని రైతులు అంటున్నారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి( సీసీ ద్వారా) కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే అలాగే జోగులాంబ గద్వాల జిల్లాలో ఉండే మండల కేంద్రాలు మరియు వివిధ గ్రామాలలో మొక్కజొన్న రైతులకు నష్టపోకుండా ముందస్తు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# మెకానిక్ మిత్రుడి కుటుంబానికి చేయూత

**అయిజ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):**
అయిజ మండలం చిన్నతండ్రపాడు గ్రామానికి చెందిన టూ వీలర్ మెకానిక్ బోయ సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న జిల్లా టూవీలర్ బైక్ మెకానిక్ సంఘం నాయకులు బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి,మృతి చెందిన బోయ సత్యం కుటుంబానికి 33,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డమీది నాగిరెడ్డి మాట్లాడుతూ,అనారోగ్యంతో బోయ సత్యం మృతి చెందడం దురదృష్టకరమని,ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.జిల్లా అసోసియేషన్ ఆద్వర్యంలో బైక్ మెకానిక్ లు చేయూత నివ్వడం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.సత్యం కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసిన మెకానిక్ బృందానికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి,గద్వాల టౌన్ అధ్యక్షుడు సుభాన్,ఇక్బాల్,మధు, హరీష్,షబ్బీర్ పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ 47వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వడ్డేపల్లి ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):**
సోమవారం వడ్డేపల్లి మండలం కోయిల్దిన్నె గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కోయిల్దిన్నె 6వ,వార్డు సభ్యుడు రామకృష్ణ నివాసం వద్ద వడ్డేపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు బోయ నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా బోయ నాగరాజు మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అని తెలిపారు.దేశభక్తి,జాతీయవాదం,భారతదేశ అభివృద్ధి లక్ష్యంగా ఈ పార్టీ స్థాపించబడిందన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన అన్యాయాలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఆవిర్భవించిందని చెప్పారు.ఇప్పటికి పార్టీకి 47 సంవత్సరాలు పూర్తయ్యాయని,దేశ అభివృద్ధి,ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపి అధికారంలోకి తీసుకురావాలని,మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల మాజీ అధ్యక్షుడు నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పైపాడు వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్, అలంపూర్ సోషల్ మీడియా ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పరశు



రాముడు,కోయిల్దిన్నె 6వ,వార్డు సభ్యుడు రామకృష్ణతో పాటు కురువ శీను,బోయ మహేష్,పౌల్‌రాజు, యేసురత్నం,కాసిం తదితర బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొల్లాపూర్‌లో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొల్లాపూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**
బీజేపీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ భారతీయ జనతా పార్టీ పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ కొల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి మాజీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు నిర్వహించారు. బిజెపి కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం బిజెపినేతఎల్లేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు నిర్వహించారుఈ కార్యక్రమంలో ఎల్లేని సుధాకర్ రావుతో పాటు రాష్ట్ర,జిల్లా,మండల, వివిధ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద కుడికిళ్ళ వార్డు సభ్యులు గ్రామస్తుల ధర్నా...

## కుడికిళ్ళగ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి ఎంపీడీవోకు వినతిపత్రం...

**కొల్లాపూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**
కుడికిళ్ళ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సభ్యులకు తెలియకుండా సర్పంచి కార్యదర్శి కుమ్మక్కై 22 లక్షల రూపాయలను డ్రా చేశారని ఆ గ్రామస్తులు వార్డు సభ్యులు ఆరోపిస్తూ కొల్లాపూర్ ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు.కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామంలో ఇటీవల 22 లక్షల రూపాయలను 15వ ఆర్థిక ఫైనాన్స్ నుండి నిధులను డ్రా చేశారని ఇందుకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపించారు కొల్లాపూర్ మండల ఎంపీడీవో కార్యాలయం దగ్గర సోమవారం వార్డు సభ్యులతో పాటు బిఆర్ఎస్ నేతలు ధర్నా నిర్వహిస్తూ పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ తమను విస్మరించి నిధులు డ్రా చేసుకున్నారని వారు ఆరోపించారు గ్రామసభ ఏర్పాటు చేసి వాస్తవాలు ప్రజలకు వార్డు సభ్యులకు తెలియజేసి డ్రా చేయాల్సిన బిల్లులను తమ ఇష్టానుసారంగా 22 లక్షల రూపాయలను గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచులు కుమ్మక్కై నిధులను స్వాహా చేశారని వారు ఆరోపించారు గ్రామ కార్యదర్శి సస్పెండ్ చేస్తూ





గ్రామంలో నిధుల పైన విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ మూడో వార్డు సభ్యురాలు రమాదేవి రెండో వార్డు సభ్యురాలు రేణుక గ్రామస్తులు మాజీ సర్పంచ్ కుబేరుడు మూడరాముడు నిరంజన్ నారాయణ రామదాసు జంగం విష్ణు బి శేఖర్ చందు సంఖ్య శివ బి ఆర్ ఎస్ నాయకులు భాస్కరరావు శ్రీను రాములు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైస్ మిల్లును ప్రారంభించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల,ధరూర్ మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 06:**
గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం ఉప్పేరు గ్రామంలో కౌన్సిలర్ టి ఎన్ ఆర్.జగదీష్ ఆహ్వాన మేరకు నూతన మారుతి రైస్ మిల్ ప్రారంభోత్సవానికి గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బసు హనుమంతు నాయుడు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం,బాసు హనుమంతు నాయుడు ని రైస్ మిల్ యజమాని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ భర్త నరసింహులు,వెంకటేష్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి,ఎస్.రాము నాయుడు,రాజు నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,తిమ్మప్ప గౌడ్,గోవిందు,కంగారు తిమ్మప్ప,రాము,వీరేష్, అఖిల్,నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోయిలకొండ అప్పక్ పల్లి రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి)**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద కోయిలకొండ అప్పక్ పల్లి రోడ్డు మంజూరు అయింది. ఎన్నికలకు ముందు ఈ రోడ్డు మంజూరు అవ్వగా అప్పుడే విజయ మోహన్ రెడ్డి కాంట్రాక్టర్ టెండర్ లో దక్కించుకున్నాడు. రోడ్డు మంజూరై నాలుగు సంవత్సరాలు పూర్తయింది. రోడ్డు పనులు మాత్రం ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. ముఖ్యంగా కోటకొండ అమ్మిరెడ్డిపల్లి మధ్యన బొమ్మను పాడు గేటు నుండి అమ్మిరెడ్డిపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డు వేయవలసి ఉన్నది. ఈ రోడ్డు బిటిని తవ్వి వేశారు. దానితో ప్రయాణం పూర్తిగా అసౌకర్యంగా మారింది. రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో ఉన్నది. టూవీలర్లు ,ఆటోలు ,బస్సులు ఎక్కడికి అక్కడ పార్ట్స్ లూజ్ అయి విడిపోతున్నాయి. ప్రయాణికులు కింద పడుతున్నారు. చాలామంది కోటకొండ నుండి నారాయణపేట వరకు ప్రతిరోజు ప్రయాణం చేసేవాళ్లే ఉంటారు. నడుముల నొప్పులు, వెన్నునొప్పి రావడం వలన ఆసుపత్రుల పాలవుతున్నారు. దీని విషయం పదేపదే అధికారుల దృష్టికి తేవడం జరుగుతున్నది. ఇదే రోడ్డులో కోటకొండ వింజమూర్ మధ్యలో ఆరు కిలోమీటర్లు కూడా మిగిలిపోయి ఉన్నది. ఫారెస్ట్ అనుమతులు లేకపోవడం వలన పని ఆగినట్టుగా అధికారులు తెలుపుతున్నారు. సంవత్సరాల పాటు రోడ్డు పనులు అసంపూర్తిగా ఉంటే ఎలా అని సిపిఐ ఎంఎల్ మాస్ మాస్ లైన్ పార్టీగా మేము ప్రశ్నిస్తున్నాము.
ఈ విషయమై ఈరోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి సమస్యను వివరించడం జరిగినది. గత ప్రభుత్వ హయాంలో మంజూరు కావడం వలన పైనుండి నిధుల విడుదలకు తాస్సారం జరుగుతున్నదని అధికారులు తెలియజేస్తున్నారు. ఇదే విషయాన్ని కలెక్టర్ గారికి తెలియజేశాము. కలెక్టర్ గారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమాచారాన్ని సేకరించి పనులు పూర్తయ్యేట్లాగా చేయగలమని హామీ ఇచ్చారు. సమస్య తన దృష్టిలో ఉన్నదని కూడా తెలిపారు. ఈ వర్షాకాలం వరకు పనులు పూర్తయ్యే చర్యలకు పూనుకుంటామని అన్నారు.
కార్యక్రమంలో, కోటకొండ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి నరసింహ, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,డివిజన్ నాయకులు జి వెంకట్ రాములు, హాజీ, ఎదురింటి నరసింహ , కోటకొండ మాజీ ఉపసర్పంచ్ ఖాజా నరసింహ,చెన్నారెడ్డి, టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి రాము, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్, ఇస్మాయిల్, హనుమంతు, భాస్కర్,సాయిలు, మౌలాలి, సాయిలు పాల్గొన్నారు



## భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం

చిన్నంబావి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి కలిసి చిన్నంబావి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ, బీజేపీ దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. పార్టీ స్థాపన దినోత్సవం ప్రతి కార్యకర్తకు ప్రేరణనిచ్చే రోజు అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, ఓబీసీ జనరల్ సెక్రటరీ మేకల వెల్టూరు గణేష్ రెడ్డి, పెద్ద మారూర్‌కు చెందిన సంపత్ కుమార్, దాసరి నారాయణతో పాటు మండల, గ్రామ స్థాయి బీజేపీ నాయకులు



# లక్షల జీతాలతో మైనారిటీ నైపుణ్యం గల యువతకు విదేశాలలో ఉద్యోగాలు

## తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఒ టామ్‌కామ్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానం: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి)



మైనారిటీస్ యువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రతీక్ జైన్ సూచించారు. రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ మరియు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కం ) సంయుక్తంగా నిరుద్యోగ మైనారిటీస్ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించుటకు పలు దేశాలలో ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉంచినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హత గల మైనారిటీస్ యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

జర్మనీ దేశంలో రిజిస్టర్డ్ నర్సుల (పురుషులు/మహిళలు) కోసం అవకాశాలు ఉన్నట్లు, జిఎన్ఎం లేదా బిఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు సంబంధిత అనుభవం అవసరమని, సంవత్సరానికి సుమారు ?1.99 లక్షల నుండి ?2.26 లక్షల వరకు వేతనం, అదనంగా ఓవర్‌టైమ్ మరియు ఇతర అలవెన్సులు కల్పించబడతాయని తెలిపారు. అలాగే జర్మనీలో ఎలక్ట్రిషియన్ మరియు ట్రాన్స్మిషన్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఐటిఐ డిప్లొమా, బీటెక్ వంటి సాంకేతిక అర్హతలు అవసరమని, నెలకు సుమారు ఆ2910 (భారత కరెన్సీలో సుమారు ?3 లక్షలు) వేతనం, ఉచిత వసతి సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు.

ఖతర్ (దోహా)లో నర్సింగ్ ఉద్యోగాలకు జీఎన్ఎమ్ లేదా బీఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు కనీసం 2 సంవత్సరాల అనుభవం తప్పనిసరిగా ఉండాలని, నెలకు 5000 ూూ= (సుమారు ?1,21,000 పైగా) వేతనం, ఉచిత వసతి, రవాణా, విమాన టికెట్ మరియు మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించబడతాయని తెలిపారు. గ్రీస్ దేశంలో హాస్పిటాలిటీ మరియు ఇతర రంగాలలో హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్టెండర్లు, కుక్స్, హోటల్ రిసెప్షనిస్టులు, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, లైఫ్ గార్డులు, గార్డెనర్లు, బెల్ బాయ్స్, ఫిషర్‌మెన్ వంటి పలు ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, నెలకు సుమారు ?97,000 నుండి ?1,22,000 వరకు వేతనం కల్పించబడుతుందని పేర్కొన్నారు.

ఇతర దేశాలలో కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నట్లు, ఒమాన్ దేశంలో డైరెక్టర్ స్టడీస్ ఒ డెలివరీ, చీఫ్ ప్రాజెక్ట్స్ ఒ టెక్నికల్ ఆఫీసర్ వంటి ఉన్నతస్థాయి పోస్టులు నుండి లాండ్రీ స్టాఫ్, అగ్రికల్చరల్ ఇంజనీర్, కోకోనట్ హార్వెస్టర్, 3ఐ ప్రింటర్ ఆపరేటర్, అగ్రికల్చరల్ వర్కర్ వంటి ఉద్యోగాలు ?38,000 నుండి ?22,81,000 వరకు వేతనాలతో లభిస్తున్నాయని తెలిపారు. అలాగే ఆస్ట్రేలియా దేశంలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానల్ బీటర్, కార్ మెకానిక్ వంటి టెక్నికల్ ఉద్యోగాలకు నెలకు సుమారు ?3,66,000 నుండి ?4,00,000 వరకు వేతనం కల్పించబడుతుందని వివరించారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు సాధారణంగా 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి, ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండాలి మరియు సంబంధిత రంగంలో 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. వసతి, ఆహారం మరియు మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు సంబంధిత కంపెనీల ద్వారా కల్పించబడతాయని కూడా పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల నెరవేర్పు

**ఐజ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 6 :**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకుమరియు కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు కౌన్సిలర్ మద్దిలేటి ఆధ్వర్యంలో సోమవారం ఐజ మున్సిపాలిటీ 16వ వార్డు కి సంబంధించిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గుపాటి మరియమ్మ గుపాటి ఎసన్న నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి ప్రారంభించడం జరిగింది. లబ్ధిదారులకు ప్రజలకు సొంతింటి కల సహకారం కావడంతో ఆనందం వ్యక్తంచేసిరు ఈ కార్యక్రమంలో 16 మంది వార్డు ఆఫీసర్ లక్ష్మణ,నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.పుల్లన్ రాజు,ఎస్. ఆంజనేయులు ధర్మరాజు పాల్గొనడం జరిగింది.అయిజ మున్సిపాలిటీ10వ వార్డు దుర్గానగర్ కాలనీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ టి.చిన్న కృష్ణ



టి.రాధా మున్సిపాలిటీ సిబంధితో మాట్లాడి ధోమల వల్ల ప్రజలకు ఎలాంటిఇబ్బందీ కల్గకుండ మురికి కాల్వలో బ్లీచింగ్ పౌడర్ చలించి తక్షణమేచర్యలుచేపట్టారు.వార్డులో ధోమల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కాలనీలో బ్లీచింగ్ పౌడర్ చలించడం జరిగింది.

# పెంట్లవెల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగాబిజెపి నాయకులకు కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.ములే వెంకటేష్ బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబరు మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీ ఏర్పడి నేటికీ 46 వసంతాలు పూర్తిచేసుకుని 47 వసంతంలోకి అడిగేడుతున్న శుభ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు అందరికీ కూడా పేరుపేరునా శుభాకాంక్షలు.పార్టీ ఏర్పడడానికి అంత్యోదయ అనే ఒక మూల సిద్ధాంతంతో 1980 వ సంవత్సరంలో ఏర్పడి నేడు దేశమంతా కూడా చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఏర్పడింది. దానికి అనుగుణంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప ప్రజాస్వామ్య దేశం భారతదేశం. ఈ గొప్ప దేశం లో భారతీయ జనతా పార్టీ తన వంతు పాత్రగా పేద ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలని సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు సాగుతుందని అన్నారు.కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర మాధవస్వామి నగర్ సర్పంచి కంటే వెంకటస్వామి. పెంట్ల వెల్లి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపేట కురుమూర్తి. వార్డ్ మెంబర్స్ కుమారు,రామస్వామి, అశోక్ .కార్యకర్తలు శివరాజు, శివ,కృష్ణయ్య కృష్ణ, బోడ శివకుమార్, బెక్యం కృష్ణయ్య, ముత్తు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ గురుకుల బాలుర హాస్టల్లో విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ని సస్పెండ్ చేయాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో స్థానిక మైనార్టీ గురుకుల బాలుర హాస్టల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల పై సిరాజ్ దిన్ అనే టీచర్ అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థులు రాత్రి పండుకున్న సందర్భంలో బట్టలు విప్పడం మరియు తొడలు గిల్లడం పర్సనల్ పాటు దగ్గర పట్టుకోవడం అలాంటి చేష్టలు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది ఈరోజు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విషయం తెలిసిన వెంబడి మైనార్టీ గురుకుల హాస్టల్లో పరిశీలన చేస్తున్న సందర్భంలో విద్యార్థి సంఘాలుగా మేము ఆ టీచర్ ఎవరు చెప్పండి అని అడిగిన కూడా ప్రిన్సిపాల్ ఖాజా మైనుద్దీన్ దాన్ని కప్పు పుచ్చడానికి ప్రయత్నం చేస్తున్నాడు ఈ నెల సాయంత్రం డ్యూటీ చేస్తున్న సందర్భంగా సిరాజ్ దిన్ అనే చాలా సార్లు కూడా విద్యార్థులను అలా చేస్తున్నారని చెప్పడం జరిగింది తక్షణమే ఆ టీచర్ని విధుల్లో నుంచి తొలగించాలని కోరారు సీసీ కెమెరాల ద్వారా ప్రధాన ప్రిన్సిపల్ గారు ప్రతిరోజు దాన్ని అబ్జర్వేర్ లో ఉంచుకోకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా ఇలాంటి సంఘటనలు పాల్పడడానికి గురి అయింది పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు ఈ విధంగా అరాచాలకు గురి అవుతే విద్యార్థులు భవిష్యత్తులో చెడు మార్గాలకు వెళ్లే పరిస్థితి ఉంటుంది ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడ్డ టీచర్ ను అదే విధంగా ఆ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఖాజమైనుద్దీన్ పైన కూడా చర్యలు తీసుకోవాలని ఈ సంఘటన జరిగి చాలా రోజులు అవుతున్న కూడా వెలుగులోకి రానీయకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం లేని యాడలో భారీ ఆందోళనలు చేయడానికి కూడా మేము వెనుకాడ మని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి, పిడిఎస్యు రాష్ట్ర సహా కార్యదర్శి సాయికుమార్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్, వీరితో పాటు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాను ప్రసాద్, పవన్ కుమార్, ప్రేమ్ రాజు, చిన్న యాదవ్, మీరు తప్పక తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గండిడ్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):**

గండిడ్ మండల పరిధిలోని వెన్నచెడ్, కొమిరెడ్డిపల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందిందన్నారు. పార్టీ స్థాపన దినోత్సవం ప్రతి కార్యకర్తకు ప్రేరణనిచ్చే రోజు అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బిజెపి లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, శంకర్ నాయక్, హేమలత, పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి రాజు, మల్కయ్య, ఉపాధ్యక్షులు భద్రేశ్వర్, వెంకటేష్ కోశాధికారి శ్రీనివాస్ అధ్యక్షులు ఓ బి సి రఘు మహిళా మండల అధ్యక్షురాలు రాజేశ్వరి సోషల్ మీడియా నవీన్ కార్యదర్శి నరేష్ సంగమేష్ శివ కుమార్ కృష్ణయ్య శ్రీనివాస్ కయ్య.రఘు కయ్య వంశీ నవీన్ కుమార్ మరియు మండల గ్రామస్థాయి బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది



# వడదెబ్బపై అప్రమత్తం కావాలి -- ప్రజలకు కలెక్టర్ హెచ్చరిక

## – తీవ్ర ఎండల నేపథ్యంలో ఆరోగ్య రక్షణ చర్యలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు తలపై టోపీ ధరించడం, తగినంతగా తాగునీరు, ద్రవ పదార్థాలు, ఓఆర్ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు తరచూ తీసుకోవాలని సూచించారు. లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించడం మంచిదని తెలిపారు. ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండి, ఉదయం లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు.

చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి హామీ కార్మికుల కోసం పనిస్థలాల్లో తాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు. గురుకుల పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా పరిశీలించి, నీటి నాణ్యతను పరీక్షించాలని సూచించారు. విద్యార్థులు మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హాస్టళ్లలో తాజా ఆహారం అందించాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్య కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని,




తాగునీటి సరఫరాలో లీకేజీలు నివారించి, నీటి ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం తప్పనిసరి అని చెప్పారు. జిల్లా వైద్య అధికారి డా. కృష్ణ మాట్లాడుతూ, అధిక ఎండల వల్ల డీహైడ్రేషన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు వస్తాయని, అధిక జ్వరం, దాహం, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తీవ్రమైన సందర్భాల్లో ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వేసవి తాపం నుంచి పశువులు, అడవి జంతువులను రక్షించేందుకు నీడ, తాగునీరు అందుబాటులో ఉంచాలని పశుసంవర్ధక, అటవీ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా వడదెబ్బపై ప్రజారోగ్య సూచనల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, జెడ్పీ సీఈఓ ఇంచార్జ్ డీపీఓ వెంకటరెడ్డి, ఆర్‌డీఓ నవీన్, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా అటవీ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై వేగం పెంచండి

## - కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు
## - ఒకే రోజు 107 ఫిర్యాదుల స్వీకరణ



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు చురుకుగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్వయంగా హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, సంబంధిత అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రతి ఫిర్యాదును పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.మండల స్థాయి అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీవోలు ప్రజావాణి కార్యక్రమంలో తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నచింతకుంట మండలానికి సంబంధించిన ఫిర్యాదులపై అక్కడి తహసీల్దార్‌తో మాట్లాడి వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 107 ఫిర్యాదులను అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డీఆర్‌ఓ రామ్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ఇంచార్జ్ డీపీఓ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ నవీన్, డీఆర్‌డీఓ నరసింహులు, ఇతర జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# పాఠశాలను..దత్తత తీసుకోవడం ఆదర్శనీయం"

## - విద్యా దానం అన్ని దానాల కన్నా మిన్న
## -- స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ
## -- ఏ యు పిఎస్ పాఠశాల పునః ప్రారంభోత్సవం





**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

అచ్చంపేట పట్టణంలో శిథిల అవస్థల ఉన్న, ఏ యుపిఎస్ పాఠశాలను ఎస్ రాజు దత్తత తీసుకొని, పునర్ నిర్మించడం అభినందనీయం.. ఆదర్శనీయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ కొనియాడారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, మండల ఎంఈఓ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, ఎస్ రాజు ఉపాధ్యాయులతో కలిసి ఏ యు పి ఎస్ పాఠశాలను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం చాలా గొప్పదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పట్టణ కేంద్రంలోని ఏ యూపీఎస్ స్కూల్ శిథిలావస్థలో అన్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రమాద భరితంగా మారిన స్కూల్ విషయం, స్థానిక ఎస్ రాజు కి తెలవడం ద్వారా స్కూల్ కి దత్తత తీసుకొని, సొంత నిధులతో పాఠశాలను పునర్ నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ, మానవత్వం చాటుకున్న సాదే రాజుకి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ రాజును పట్టణ ప్రజలు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే వారికి పార్టీ తరఫున అండదండలు ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాజంలో కుల భేద అభిప్రాయాలు లేకుండా పిల్లలందరికీ ఒకే చోట విద్యాభ్యాసం చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, బీసీ నేత ఎస్ రాజు, అచ్చంపేట మండల ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు

# ప్రజావాణిలో ప్రజల వినతులకు తక్షణ స్పందన

## - ఎస్పీ జానకి భరోసా
## - ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంపుపై దృష్టి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజావాణి ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యమని, ఎవరైనా భయపడకుండా తమ ఫిర్యాదులను తెలియజేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని, సమస్యల పరిష్కారంలో నిరంతరం చురుకుగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాల ఉత్పత్తి అభివృద్ధిపై చర్చలు

## : గుత్తా అమిత్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ విప్‌గా ఎంపికైన సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా పాలు ఉత్పత్తి రంగ అభివృద్ధిపై పరస్పరం చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ పెద్దగొల్ల నరసింహులు, విజయ డైరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ ఘటనలో నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**– మహిళపై దాడి కేసులో కోర్టు తుది తీర్పు**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అత్యంత కీలక కేసులో కోర్టు నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తుది తీర్పు వెలువరించింది. మహిళపై జరిగిన దాడి కేసులో నిందితుడు వంగూరు రామచంద్రయ్యకు మహిళా కోర్టు (విమెన్స్ కమ్ ×ం అదనపు జిల్లా ఌ సెషన్స్ కోర్టు, మహబూబ్‌నగర్) ఈ శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. ఈ కేసు భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 376(2)(1) కింద విచారణకు వచ్చింది. 2022 జూలై 4న హేమాజిపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి తన తల్లి కనిపించకపోవడంతో వెతుకుతూ వెళ్లగా, గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాల వద్ద నిందితుడు ఆమెపై దాడి చేసిన విషయం బయటపడింది. వెంటనే బాధితురాలిని ఇంటికి తీసుకువచ్చి అదే రోజు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. పోలీసులు తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి మహ్మద్ అఫ్రోజ్ అక్తర్ నేడు శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన జములప్ప (సర్కిల్ ఇన్స్పెక్టర్), నాగార్జున గౌడ్ (ఇన్స్పెక్టర్), అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలస్వామి, కోర్టు లైజన్ అధికారి విజయ్ కుమార్, హోమ్ గార్డ్ ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ ఖదీర్ ఖాన్ తదితరులు కీలక పాత్ర పోషించారు.



సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి న్యాయం సాధించడంలో కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు.

# పదోన్నతి పొందిన పోలీసు సిబ్బందికి చిహ్నాల ప్రదానం

**- ఎస్పీ జానకి అభినందనలు**

**- బాధ్యతలతో కూడిన ప్రమోషన్**

**-- నిబద్ధతతో సేవలందించాలని సూచన**











**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో పదోన్నతి పొందిన సిబ్బందికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి సోమవారం పదోన్నతి చిహ్నాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన మహిళా సిబ్బందిలో నీలరాణి (భూత్పూర్ పోలీస్ స్టేషన్) నారాయణపేట జిల్లాకు, అరుంధతి (మహిళా పోలీస్ స్టేషన్, మహబూబ్‌నగర్) నారాయణపేట జిల్లాకు బదిలీ అయ్యారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన వారిలో ఎండి గఫార్ (మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్) నారాయణపేట జిల్లాకు, అంజయ్య (జడ్చర్ల పోలీస్ స్టేషన్) నాగర్‌కర్నూల్ జిల్లాకు, కలీం (సీసీ కుంట పోలీస్ స్టేషన్) నారాయణపేట జిల్లాకు, మొగిలి రెడ్డి (భూత్పూర్ పోలీస్ స్టేషన్) నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. పదోన్నతి పొందిన సిబ్బందికి ఎస్పీ స్వయంగా చిహ్నాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం గుర్తింపు మాత్రమే కాకుండా బాధ్యతలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, తమ పనితీరుతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు చోటు కల్పించిన డీసీసీ కొత్త కమిటీ

**- సంజీవ్ ముదిరాజ్**

**- 73 మందితో కార్యవర్గం ప్రకటన...**

**-టీపీసీసీ చీఫ్ రాకకు ఘన స్వాగతం ఏర్పాట్లు**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గంలో అన్ని కులాలకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో 73 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలను తీసుకున్న తరువాత టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో కమిటీని ఖరారు చేసినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసినవారికి, అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యం కల్పించామని పేర్కొన్నారు. డీసీసీ ఉపాధ్యక్షులుగా వేముల కృష్ణయ్య, బి. మధుసూదన్ రెడ్డి, ఎన్. లక్ష్మీనారాయణ, ఎం. వెంకట నర్సింహరెడ్డి, పోలేపల్లి యాదయ్య, సయ్యద్ మిన్హాజుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి లను ఎంపిక చేశారు. కోశాధికారిగా జి. రాజేందర్ రెడ్డి, అధికార ప్రతినిధులుగా కంచిని లక్ష్మణ్, బాల నర్సింలు, జీడీ నారాయణలను నియమించారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శులుగా 21 మంది, జిల్లా కార్యదర్శులుగా 22 మంది, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా 19 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

**టీపీసీసీ చీఫ్ రాకకు ఏర్పాట్లు**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం జిల్లాకు రానున్నట్లు సంజీవ్ ముదిరాజ్ వెల్లడించారు. మొదటిసారి ఆయన రానున్న నేపథ్యంలో మెట్టుగడ్డ వద్ద ఘన స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ కార్యాలయంలో కార్యవర్గంతో సమావేశం నిర్వహించి, అనంతరం షాలీమార్ ఫంక్షన్ హాల్‌లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారని వివరించారు.

ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు కంచిమి లక్ష్మణ్, గోనెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 29 ఫిర్యాదులు

**ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి**

**కలెక్టర్ ప్రతీక్ జైన్.**



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి వుంది

**- సంజీవ్ ముదిరాజ్**

**- పాలమూరు బార్ నూతన కమిటీకి ఘన సన్మానం**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం పాలమూరు బార్ అసోసియేషన్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పాలమూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ఆనందరావు, ప్రధాన కార్యదర్శి దబ్బుల నరసింహ రెడ్డి, కోశాధికారి రాజుగౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మిథున్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, న్యాయవాద వృత్తి సమాజంలో అత్యంత గౌరవనీయమైనదని, న్యాయం కోసం నిరంతరం పోరాడే న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు. ఈ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సీమ నరేందర్, కార్యవర్గ సభ్యులు సబిత ప్రభావతి, వంశీకృష్ణ, విష్ణువర్ధన్, మహేష్ కుమార్, శ్రీకర్ శర్మ, మురళీమోహన్, జ్యోతి, మమత తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేట జిల్లాలో ఈట్ రైట్ వాక్‌థాన్, డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో ఫోస్టాక్ శిక్షణ, లైసెన్స్ నమోదు మేళా

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 06( ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆహార భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు "ఈట్ రైట్ వాక్‌థాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ( డి ఎం హెచ్ ఓ) ఆధ్వర్యంలో, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి. మౌనిక సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాల నివారణ సాధ్యమని అధికారులు ప్రజలకు తెలియజేశారు.

ఈ వాక్‌థాన్‌లో వైద్య సిబ్బంది, ఆహార భద్రత అధికారులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించి, "సురక్షిత ఆహారం -- ఆరోగ్యకర జీవితం" అనే నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు.

ఇదే సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఏ ఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఫోస్టాక్ ( ఎఫ్ ఓ ఎస్ డి ఏ సి) శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ శిక్షణలో ఆహార వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు, ఆహార పదార్థాలు తయారు చేసే వారితో పాటు అంగన్‌వాడీ టీచర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొని, ఆహార భద్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, నిల్వ విధానాలు మరియు పరిశుభ్రతపై వివరంగా అవగాహన పొందారు.

అలాగే జిల్లా కేంద్రంలో లైసెన్స్ నమోదు మేళా నిర్వహించి, కొత్తగా ఆహార వ్యాపారాన్ని ప్రారంభించదలచిన వారికి ఫుడ్ లైసెన్స్ నమోదు ప్రక్రియపై



మార్గదర్శనం అందించారు. ఇప్పటికే వ్యాపారం చేస్తున్న వారు తమ లైసెన్సులను నవీకరించుకునేందుకు కూడా ఈ మేళా ఉపయోగపడింది.

శిక్షణ పూర్తిచేసిన ఆహార హ్యాండ్లర్లకు ఫోస్టాక్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రతి ఆహార వ్యాపారి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి. మౌనిక ఈ కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమాలు నారాయణపేట జిల్లాలో ఆహార భద్రతపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర వహించాయని అధికారులు తెలిపారు.

# రైతులకు అండగా నేనున్న : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**గండీడ్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ పేరిట కాల్లాపూర్, రాపోల్ గ్రామాల రైతుల నుండి 1197 ఎకరాల భూమిని సేకరించడానికి నోటిఫికేషన్ విడుదల చేసిన నాటినుండి రెండు గ్రామాల రైతులు ఆందోళకు గురై నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

అదేవిధంగా దోమ మండలంలో కూడా ఇండస్ట్రియల్ పార్క్ పేరిట భూసేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవడంతో ఈరోజు మన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కాలాపూర్ మరియు రాపోల్ గ్రామాల రైతులను కలిసి వారికి నేనున్నానని భరోసా కల్పించడం జరిగింది.

రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన యవసం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు రైతులందరికీ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు గత 20 సంవత్సరాల క్రితం గండీడ్ మండలంలో భూసేకరణ చేసి ఇప్పటికీ ఒక్క ఇండస్ట్రీ కూడా రాలేదని అదేవిధంగా ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట రాకంచెర్లలో సేకరించిన భూముల్లో ఇంతవరకు ఇలాంటి పరిశ్రమలు రాలేదని అన్నారు.కాలాపూర్ మరియు రాపోల్ రైతులను వారి గ్రామాల్లోకి వెళ్లి కలిసిన తర్వాత వికారాబాద్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి కలెక్టర్ కలిసి రైతుల యొక్క ఆవేదనను కలెక్టర్ చెప్పడం జరిగింది, అక్కడ దోమ మండలంకు సంబంధించిన రైతులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కలిసి తమ గోడు వినిపించుకోవడంతో ఈ విషయంపై కూడా కలెక్టర్ తెలియజేయడం జరిగింది.కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేను ప్రజా ప్రతినిధిని మీరు ఓట్లు వేస్తే నేను గెలిచాను కాబట్టి ఇప్పుడు మీఅందరి



కష్టాల్లో పాలుకోవడానికి ప్రభుత్వం తరపున నేను జీతం తీసుకుంటున్నాను కాబట్టి మీకు న్యాయం చేసే విధంగా పోరాటం చేస్తానని రైతులందరికీ హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్టా పరమేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా కన్వీనర్ ప్రహ్లాద రావు సీనియర్ నాయకులు ఘణపురం వెంకటయ్య , పెంటయ్య గుప్తా ముకుంద నాగేశ్వర్ , హరికృష్ణ జానకిరామ్, నరసింహ వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# షాషాబ్ గుట్టలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**- పేదల గృహ స్వప్నానికి నూతన దిశ**

**- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలోని షాషాబ్ గుట్టలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు గృహవసతి కల్పించడం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందని తెలిపారు. ప్రతి అర్హత గల కుటుంబానికి సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా బలహీన వర్గాలకు భద్రమైన నివాసాన్ని కల్పిస్తున్నామని, సంక్షేమం మరియు అభివృద్ధి కలయికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు షబ్బీర్ అహ్మద్, పెద్దగొల్ల నరసింహులు, కిషన్ నాయక్, సల్మాన్, నాయకులు మైత్రి యాదయ్య, సతీష్ కుమార్, మోయిాజ్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లి--శిశు ఆరోగ్యానికి యెన్నం చేయూత

**- స్వంత నిధులతో హెల్త్ కిట్ల పంపిణీ**

**- ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సేవా కార్యక్రమం**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లి--శిశు సంక్షేమానికి చేయూతగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన స్వంత నిధులతో "యెన్నం హెల్త్ కిట్"లు మరియు "యెన్నం హెల్త్ కార్డ్"లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి మరియు శిశు ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అత్యంత కీలకమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ సేవలతో పాటు వ్యక్తిగతంగా కూడా ప్రజలకు అవసరమైన సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. హెల్త్ కిట్‌లలో తల్లి, శిశువు ఆరోగ్య సంరక్షణకు అవసరమైన ముఖ్య వస్తువులు అందించడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హెల్త్ కార్డుల ద్వారా తల్లులు, శిశువులకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దు.

వనపర్తి ఏప్రిల్ 6.

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎం సి హెచ్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గత ఏడాది కాలంలో ఆయా ఆసుపత్రుల్లో నమోదైన ఒపీడీ, ఐపీడి, రెఫర్ కేసుల వివరాలను ఆరా తీశారు. దీనిపై సూపరిండెంట్ స్పందిస్తూ జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 3.65 లక్షల ఒపీడీ నమోదు కాగా, 33 వేల ఐపీడి నమోదైనట్లు తెలిపారు. నెలకి సగటున 90 నుంచి 150 కేసులను మహబూబ్నగర్ కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. హై రిస్క్ ఉన్న కేసులను సిస్టం లో ఎంట్రీ చేసిన తర్వాత సమాచారం అందించి రిఫర్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లాలోని ఆసుపత్రికి వచ్చే రోగులను, లేదా అత్యవసర కేసులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయకుండా ఉండేందుకు ఇక్కడ కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకోసం ఏమేం అవసరం ఉన్నాయో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. వైద్యుల నివేదిక ప్రకారం ఆస్పత్రులకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఐసీయూ ఏర్పాటు చేయడానికి ఏమేం సౌకర్యాలు ఉండాలని ప్రశ్నించారు. ఆయా సౌకర్యాలకు సంబంధించి వైద్యశాఖ అధికారులు నివేదిక అందించి ఐసీయూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని సూచించారు.